# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 12, అక్టోబర్ 2025





# బిజెపి కార్యకర్తలు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

★ ఆత్మహత్యకు పాల్పడిన మండల అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ..

★ అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది

★ మధుకర్‌ది ఆత్మహత్య కాదు.. కాంగ్రెస్ నాయకులు హత్య

★ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**వేమనపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలిసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వారి కుటుంబ సభ్యులను శనివారం రోజున పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి సూచన మేరకు ఏటా మధుకర్ కుటుంబానికి పరామర్శిచడానికి రావడం జరిగిందని వారి కుటుంబానికి బిజెపి తరుపున ప్రగాడ సానుభూతి తెలిజేస్తునట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మధుకర్ ది ఆత్మహత్య కాదని కాంగ్రెస్ నాయకుల హత్యగా భావిస్తున్నట్లు తెలిపారు. బిజెపి కార్యకర్త ఆత్మహత్య చేసుకోడని కాంగ్రెస్ నాయకులు, పోలీసులు ఎంత ఇబ్బంది పెడితే తప్ప ఆత్మ హత్యకు చేసుకోవడం జరిగిందని అన్నారు. వచ్చేది తమ బిజెపి ప్రభుత్వం అని కాంగ్రెస్, బిఆర్ఎస్ చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు. బిజెపి కార్యకర్తలకు ఆత్మ హత్యలు అనేవి పరిష్కారం కావని సమాజానికి బరోసా ఇచ్చేది బిజెపి పార్టీ అని అన్నారు. మధుకర్ కుటుంబానికి, ప్రతి ఒక్క బిజెపి మిగతా 2లో..



# ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు



★ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**నస్పూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 81 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని, కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో, ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10+2 కోర్టులతో భవన సముదాయాన్ని మిగతా 2లో..



## గుస్సాడి టోపీలు తయారుచేస్తూ

# ఆదర్శంగా నిలుస్తున్న యువకులు

**లింగాపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

మండలంలోని పిట్టే గూడ గ్రామానికి చెందిన యువకులు మడవి సోనుకుమార్, సెడమకి కొండు గుస్సాడి టోపీలు తయారుచేస్తూ నేటి ఆదివాసి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆశ్వయుజ మాసం (అక్టోబర్)లో ఆదివాసి గిరిజనులు నిర్వహించే అతిపెద్ద పండుగ దండారి ఉత్సవాలు. దండారి పండుగకు తరతరాలుగా వస్తున్న దండారి ఉత్సవాలకు. గుసాడీలు ధరించే టోపీలను నియమనిష్టాలతో అలంకరిస్తూ తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నామని మిగతా 2లో..



## ప్రాణాలు కోల్పోతున్నా

# పట్టించుకోరా..!

● అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలన్న సిగ్నల్ ఉండడం లేదు

**కెరమెరి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

నేటి కాలంలో సెల్ ఫోన్ నెట్‌వర్క్‌తో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న కొన్ని మారుమూల గ్రామంలో సెల్ ఫోన్ టవర్ లేక బయట ప్రపంచానికి సమాచారం ఇవ్వలేక పేద ప్రజలు అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోతున్నారు. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలైన ముఖదంగూడ, మహారాజ్ గూడ గ్రామాల్లో నేటికీ సెల్ ఫోన్ నెట్‌వర్క్ లేదు. గ్రామాలకు గతంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ వారు టవర్ నిర్మాణానికై స్థలం సేకరించినప్పటికీ ఇప్పటివరకు టవర్ నిర్మాణ పనులు మొదలు పెట్టలేదు. రోగమొచ్చిన, నొప్పి వచ్చిన, గర్భిణీ స్త్రీలకు అత్యవసర సేవలకై ఫోన్ మిగతా 2లో..

## బిజెపి మండల అధ్యక్షుడు ఆత్మహత్యకు కారకులైన వారిపై

# కేసు నమోదు

✦ 13మందిపై కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు

✦ ఎస్సై కోటేశ్వర్‌పై బదిలీ వేటు

**వేమనపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అట్రాసిటీ కేసు, రాజకీయ వేధింపులు ఆరోపణలపై మనస్థాపంతో ఏట మధుకర్ శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు మృత దేహంతో నిన్న రాత్రి ధర్నా చేయగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ చేరుకొని ఆత్మహత్యకు గల కాలకులపై చర్య తీసుకుంటామని తెలపడంతో ఆందోళన విరమించి పోస్టుమార్టం కోసం చెన్నూరు తరలించారు. మృతుడి సోదరుడు రవికుమార్ ఫిర్యాదు మేరకు శనివారం మృతికి కారకులైన 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ1 ఆర్ సంతోష్ కుమార్, ఏ2 గాలి మధు, ఏ3 చింతకింది కమల, ఏ4 చెన్నూరు సమ్మయ్య, ఏ5 సయ్యద్ షాబిర్ అలీ, ఏ6 మంత్రి రమేష్, ఏ7 జడగళ్ళ శారద, ఏ8 అద్దరపల్లి రాజేశ్వరి, ఏ9 మానపల్లి ప్రమీల, మిగతా 2లో..

# బిజెపి కార్యకర్తలు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బరోసా ఇచ్చారని అన్నారు. మధుకర్ ఆత్మ హత్యకు కారకులను 48 గంటలలో అరెస్ట్ చేయాలని అలాగే సంబంధించి పోలీస్ అధికారులను కూడా సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్లు, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్మించడం జరుగుతుందని, 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి, పత్తి పంటలు పండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, గాంధారి చల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కోర్టు, వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మితిమీరిన స్వార్థం, స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అవకాశం ఉండదని తెలిపారు. శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోరా..!

(మొదటిపేజీ తరువాయి)

చేయాలనుకుంటే పదంతోలి గ్రామానికి వెళ్లి సమాచారం అందించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఇంతలో రోగులు ప్రాణాలు సైతం కోల్పోయిన దాఖలాలు ఉన్నాయి. అంబులెన్స్ రావాలన్నా సక్రమమైన రహదారి లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. గతంలో ఉమ్రి క్రాస్ రోడ్ నుండి పరండోలి గ్రామం వరకు వరకు బీటీ రోడ్డు మంజూరు అయినప్పటికీ పనులు జరుగుతున్న సమయంలో అటవీ శాఖ అధికారులు అనుమతులు లేవని రోడ్డు వేయకుండా అడ్డుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెల్ఫోన్ టవర్ నిర్మించి నెట్వర్క్ సమస్య తీర్చి, రహదారి పనులు సైతం ప్రారంభించాలని వేడుకుంటున్నారు.

## ఈ నెల 13 నుంచి ప్రజావాణి

ఆసిఫాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త

జనకాపూర్ 33/11 ఉపకేంద్రములో నెలవారీ మరమ్మత్తులో భాగంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ లక్ష్మీరాజం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప కేంద్రం మరమ్మత్తుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 12 గంటలకు వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. గుండి రోడ్, టిఆర్ నగర్, రాజంపేట మినహా మిగితా ఆసిఫాబాద్ టౌన్, మున్సిపాలిటీ ఏరియాలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

### బిజెపి మండల అధ్యక్షుడు ఆత్మహత్యకు కారకులైన వారిపై

## కేసు నమోదు


(మొదటిపేజీ తరువాయి)

ఏ10 జంపం మారక్క, ఏ11 కొండపల్లి లక్ష్మి, ఏ12 మానపల్లి మల్లేష్, ఏ13 నాయన శైలజ కాగా కేసు విషయంలో నిరక్ష్యంగా వ్యవహరించిన నీల్వాయి ఎస్సై కోటేశ్వర్‌ను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఇరువురు ఏట మధుకర్ పాడే మోశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, దుర్గం అశోక్, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంతల మయంగా బోథ్ ఎక్స్ రోడ్డు

నేరడిగొండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్డు నుండి తేజపూర్ గ్రామం వరకు ఉన్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై గుంతలు ఏర్పడడం జరిగింది. అయితే ఈ రోడ్డు మార్గం గుండా వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగిస్తాయి. గుంతల మాయంగా ఏర్పడ్డ రోడ్డుపై పాలు యాక్సిడెంట్లు జరిగాయి. వర్షాకాలం ముగిసిన రోడ్లు బాగుపరచాలని ఆలోచన లేని అధికారుల పట్ల వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గుంతలు పూడ్చి యాక్సిడెంట్‌లకు తావు లేకుండా చూడాలని వాహనదారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.





## ప్రజలకు అవసరమైన సహాయం చేయడానికి ఎల్లప్పుడూ పోలీసులు అండగా ఉంటాం

- రూరల్ సీఐ కుమారస్వామి

కాగజ్‌నగర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాలతో పెంచికల్ పేట్ మండలంలోని మహారాష్ట్ర రాష్ట్రానికి సరిహద్దున ఉన్న మారుమూల గిరిజన గ్రామాలైన మురళి గూడ, జిల్లెడ గ్రామాలను పోలీస్లు సందర్శించారు. వరద ప్రభావిత గ్రామాలలో నివసిస్తున్న 300 మంది ఆదివాసీ కుటుంబాలకు రాబిన్ వుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఆదివాసీలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ కుమారస్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో నివసించే ఆదివాసీలకు విద్యా, వైద్యం రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ఉందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాలు అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తన ఆదివాసీలకు సూచించారు. అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని అన్నారు. ప్రత్యక్షంగా కానీ పరోక్షంగానైనా సహకరించినట్లయితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. ఆదివాసీలకు నిత్యవసర వస్తువులను అందించడానికి ముందుకు వచ్చిన రాబిన్ వుడ్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గుస్సాడి టోపీలు తయారుచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువకులు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. మా దగ్గర తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర చత్తీస్గడ్ నుండి కూడా అనేక ఆర్డర్లు వస్తున్నాయని తెలిపారు. ముందు మా తాత తయారు చేసేవారు. వారి నుండి మా నాన్న గుసాడీలు ధరించే టోపీలు తయారు చేయడం నేర్చుకున్నారు. మా నాన్న టోపీలు తయారు చేస్తున్నప్పుడు చూసి, మేము టోపీలు తయారు చేయడం నేర్చుకున్నాం. మా సంస్కృతి సంప్రదాయ గుస్సాడి టోపీలు తయారుచేయడం మాకు చాలా సంతోషం కలుగుతుంది. ఒకపక్క మా సంస్కృృతి సంప్రదాయాలను కాపాడుతూ మాకు ఉపాధి కలుగుతుంది. ప్రతి సంవత్సరం 100 పైనే టోపీలు తయారు చేస్తున్నామని తెలిపారు. చుట్టుపక్కల ఆదివాసి గ్రామాల ప్రజలు యువకులను చూసి మెచ్చుకుంటున్నారు. భావితరాలకు సంస్కృృతి సంప్రదాయాలను తెలియజేస్తున్నందుకు చాలా సంతోషం కలుగుతుందని తెలిపారు.

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



జైపూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో కోర్టు భవన సముదాయం నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర హై కోర్ట్ న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ నగేష్ భీమపాక శుక్రవారం రాత్రి జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అతిథి గృహానికి బస చేసేందుకు విచ్చేయగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, డిసిపి ఎ. భాస్కర్‌లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పల్లెలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**- జిల్లా కాంగ్రెస్ నాయకుడు జువ్వాజి అనీల్ గౌడ్**

తిర్యాని, అక్టోబర్11, ప్రభాతవార్త

పల్లెలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అన్నారు. తిర్యాని మండలంలోని నాయకగూడ గ్రామంలో శనివారం గ్రామస్తులు ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం గ్రామంలో హనుమాన్ గుడి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రేకుల షెడ్డును కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలు, మహిళలు, యూత్ సభ్యులు జువ్వాజీ అనిల్ గౌడ్, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఆత్రం వినోద్‌లను ఘనంగా సన్మానించారు. సందర్భంగా అనీల్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో పల్లెలను, మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తాము జిల్లా నాయకులు జువ్వాజీ అనీల్ గౌడ్ ను కలిసి గ్రామంలో రేకుల షెడ్డు నిర్మించాలని కోరగా సానుకూలంగా స్పందించి గ్రామంలో నూతన రేకుల షెడ్డు నిర్మించినందుకు తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కనపల్లి సాయి కిరణ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగల అమర్, పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బుద్దె విజయ్, చుంచు బాబురావు, మోతిరం, గుండం కిష్టయ్య, ఎదుల భీమయ్య, శ్రీనివాస్,



పెద్ది రాంచందర్, కుదురుపాక పవన్, మెండ్రపు బీమయ్య, చెండి బీమయ్య, అంకతి శ్రవణ్, సోమని జనార్ధన్, మెండ్రపు చిన్నయ్య, దురిశెట్టి సతీష్, శేఖర్, గుండం రమేష్, కిన్నర కార్తీక్, మేడి లక్ష్మి, గుండం లక్షి ్మ, కిన్నారా రాజక్క, గిట్ల రవీందర్, జైనేని చంద్రశేఖర్, చండి శేఖర్, రంజిత్ గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**- ఏడుగురు అరెస్ట్, నగదు స్వాధీనం**

కౌటాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త



కౌటాల మండలంలోని తలోడి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో కౌటాల ఎస్సై చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకొని ఏడుగురుపై కేసు నమోదు చేసినట్లు, వారి వద్ద నుండి 6700 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు వారిలో పరమర్ ప్రకాశ్, శంకర్ కామ్రే , పాటబోయిన శంకర్ ,మద్దెల రమేష్, వేములవాడ సత్తయ్య, దుర్గం అశోక్ . ఎలుములే సంతోష్ లు ఉన్నారని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాట, జూదం, గ్యాంబ్లింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం నేరమని హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు ఎవరికైనా తెలిస్తే తమకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సమాచారం అందించవలసిన ఫోన్ నంబర్ 8712670543 కు సమాచారం అందించాలన్నారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టవచ్చుని, చట్టాన్ని గౌరవించి శాంతి భద్రతలను కాపాడడంలో భాగస్వాములు కావాలని ఎస్సై కోరారు.

# భారమైన డిగ్రీ పరీక్ష ఫీజు

సారంగాపూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులపై ఫీజుల భారం పెరిగింది. మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్ష ఫీజు నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు భారంగా మారింది. ఈ విద్యా సంవత్సరం పరీక్ష ఫీజు ఈనెల 15 వరకు చెల్లించాలని కేయూ ప్రకటించింది. డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజు గత ఏడాదితో పోలిస్తే మూడింతలుగా పెరిగింది. ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో గత విద్యా సంవత్సరం చేరిన విద్యార్థులు మొదటి సెమిస్టర్లు రిజిస్ట్రేషన్ ఫీజు 80 రూపాయలు, ప్రాసెసింగ్ ఫీజు 300 రూపాయలు, స్టూడెంట్ రికగ్నైజేషన్ ఫీజు 300 రూపాయలు స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ 50 రూపాయలు, యూనివర్సిటీ టోర్నమెంట్ 60 రూపాయలు ఇలా మొత్తం 790 రూపాయలు చెల్లించారు. ఈ సంవత్సరం రిజిస్ట్రేషన్ ఫీజు 1200 రూపాయలు, స్టూడెంట్ రికగ్నైజేషన్ ఫీజు 800 రూపాయలు, ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పీజు 300 రూపాయలు, స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ 200 రూపాయలు ఇలా మొత్తం 2500 రూపాయలు పెంచారు. దీనితో పాటు పరీక్ష ఫీజు 750 రూపాయలు కలిపి మొత్తం 3250 రూపాయలు చెల్లించి చెల్లించాల్సి రావడంతో పేద విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకనగా ఇంత మొత్తంలో ఫీజు చెల్లించడం చాలా ఇబ్బందికరంగా ఉంది. విపరీతంగా వర్షాలు పడి చేతుకు పంట అందలేదు ఫీజు కడదాం అంటే డబ్బులు లేవు. పేద విద్యార్థులం చదువుకు దూరమైపోవడం జరుగుతుంది. అని బాధ వెలిబుచ్చారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కాకతీయ యూనివర్సిటీ వారు ఫీజు తగ్గించాలని కోరారు. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలను సంప్రదించగా వారు గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. మళ్లీ ఫీజులు పెంచడం ద్వారా విద్యార్థులు ఫీజులు చెల్లించకపోతే కళాశాలలు మూసివేసుకోవడం జరుగుతుందని తమ బాధ వెలిబుచ్చారు.

# నిరుపేద విద్యార్థినికి ఆర్థిక చేయూత

నస్పూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మంచిర్యాల సరస్వతి శిశుమందిర్‌లో 6వ తరగతి చదువుతున్న దేవి అనే నిరుపేద విద్యార్థిని చదువుకు ఆటంకం కలగకూడదనే మంచి ఉద్దేశ్యంతో 10 వేల రూపాయల ఫీజు చెల్లించినట్లు వనిత వాక్కు ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కో ఫౌండర్స్ తాళ్లపెల్లి కవిత, సునీత కుర్మ తెలిపారు. శనివారం వనిత వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనిత వాక్కు ఫౌండేషన్ కో ఫౌండర్స్ తాళ్లపెల్లి కవిత, సునీత కుర్మ మాట్లాడుతూ, ఆడపిల్లలని పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే ముఖ్య ఉద్దేశ్యంతో, ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అనే లక్ష్యంతో 2022లో వనిత వాక్కు ఫౌండేషన్ స్థాపించామని, ఆడపిల్లల రక్షణ, విద్య, ఆరోగ్యం కోసం ప్రతీ సంవత్సరం జాతీయ, అంతర్జాతీయ బాలికల దినోత్సవం రోజున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బాలికలకు మెంటల్ హెల్త్, ఫిజికల్ హెల్త్ పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిత వాక్కు జిల్లా జనరల్ సెక్రటరీ మంజుల, జాయింట్ సెక్రటరీ బద్రి శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిని, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

**- జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. సమాచార హక్కుచట్టం వారోత్సవాల సందర్భంగా శనివారం రోజున గోలేటి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన జిఎం మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం చేసిన చట్టం సమాచార హక్కు చట్టం అన్నారు. చట్టాన్ని సమాజ ప్రయోజనాలకు మాత్రమే వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కిరణ్, ఏరియా అధికారుల సంఘం అద్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఎస్ఓటు జిఎం కె. రాజమల్లు, డీజీఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎంపిక

**- ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్**

ఆసిఫాబాద్, ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష ఎన్నికను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని ఎన్నిక పరిశీలకుడు, ఏఐసీసీ ప్రతినిధి డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్ష ఎన్నిక నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశానికి పిసిసి పరిశీలకులు శ్రీనివాస్, అనిల్ కుమార్, జ్యోతి, పిసిసి ఉపాధ్యక్షురాలు సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విఠల్, డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రతినిధి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని, ఇందుకు అధిష్టానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల అధ్యక్ష ఎన్నిక నిర్వహణపై వచ్చినట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ గెస్ట్ హౌస్ లో ఉదయం 10.30 గంటలకు డిసిసి స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, మధ్యాహ్నం 12.30 గంటలకు సిర్పూర్ నియోజకవర్గ సమావేశం, 13న జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్ నియోజకవర్గస్థాయి సమావేశం, 14న సాధారణ ప్రజలతో పాటు మేధావుల ద్వారా అభిప్రాయాన్ని సేకరించడం జరుగుతుందని చెప్పారు. 19న పోటీలో ఉన్న అభ్యర్థులతో ముఖాముచ కార్యక్రమం ఉంటుందని వివరించారు. జిల్లా అధ్యక్ష ఎంపికపై ఎలాంటి ఒత్తిళ్లు ఉండవని, పైరవీలకు తావు లేకుండా ఎన్నిక కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. రెండు జిల్లాలలో పర్యటించి నివేదికను అధిష్టానానికి అందించడం జరుగుతుందని తెలిపారు. అధ్యక్షుల ప్రకటన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరికే ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓబీసీ, మహిళా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడేవారిని గుర్తించడంతోపాటు సమర్థులైన నాయకులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్, నాయకులు అనిల్ గౌడ్, అబ్దుల్లా, మునీర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికల సమయంలోనే రాజకీయం.. తర్వాత అభివృద్దే ధ్యేయం

బోథ్, అక్టోబర్ 11, ప్రభాతవార్త

సెంట్రల్ లైటింగ్, రోడ్ల నిర్మాణానికి 18 కోట్లు అలాగే మండల అభివృద్ధికి 10 కోట్లు మంజూరు అయ్యాయని బోథ్ శాసనసభ్యుడు అనిల్ జాదవ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి, పిఆర్ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పలు వీధులను, రోడ్లను పరిశీలించారు. అలాగే స్థానిక బీడీ కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని, అందులో భాగంగానే పలు వీధులను, రోడ్లను స్వయంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. త్వరలో సెంట్రల్ లైటింగ్, రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫైర్ స్టేషన్, డిగ్రీ కళాశాల కొరకు ప్రభుత్వంతో కొట్లాడి రప్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయం తర్వాత అభివృదే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ అరవింద్, పిఆర్ డీఈ ధర్మేందర్, ఏఈ చంద్రశేఖర్, బిఆర్ఎస్ బోథ్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, డాక్టర్ రవీంద్ర ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

బెల్లంపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపోటములు సహజం కానీ వాటిని పట్టించుకోకుండా నిరంతరం సాధన చేసే వారికి ఓటముండదని బెల్లంపల్లి ఏరియా ఎస్టేట్ అధికారి వి. సాగర్ అన్నారు. శనివారం రోజున గోలేటి లోని భీమన్న మైదానంలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ 92వ వార్షిక క్రీడ లలో భాగంగా డిపార్ట్మెంటల్ బాస్కెట్ బాల్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఆట ఆడిన శారీరక ధారుడ్యంకు సమానంగా మానసికంగా పరిపక్వత ముఖ్యమన్నారు. ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి లో పతకాలు సాధించాలని ఆకాంకించారు. ఈ పోటీలో బాస్కెట్ బాల్ పోటీలో ఖైగిగుర పిఓ జట్టు పై ఎస్ఓటు జిఎం జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చంద్రశేఖర్, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

